కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం ఉద్దానం ప్రాంతానికి ఉరితాడు

రాష్ట్ర రైతుకూలీ సంఘం కోశాధికారి కోనేరు రమేష్

విశాలాంధ్ర-పలాస: ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణం ఈ ప్రాంతానికి ఉరితాడు వంటిదని రాష్ట్ర రైతు కూలీ సంఘ కోశాధికారి కోనేరు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతం పచ్చదనానికి పర్యావరణానికి మరో కోనసీమ వంటిదని దీనిని విధ్వంసం చేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం అనే కుట్రలు దాగి ఉన్నాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని విరమించుకోకపోతే ప్రజల ఆగ్రహం నకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఉద్దానం రైతాంగం ముక్తకంఠముతో కార్గో ఎయిర్ పోర్టును వ్యతిరేకిస్తున్నందున ముఖ్యంగా ఇక్కడ ప్రజల అభిప్రాయాన్ని పంచాయితీల తీర్మానాన్ని పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఈ నివేదికలు పంపించవలసిన నైతిక బాధ్యత ఉందని ఆయన అన్నారు. ఎయిర్ పోర్ట్ వెనుక కొంతమంది బడా కుట్ర దారులు కొంతమంది రైతు నాయకులు అని చెప్పుకొని ఊడిగం చేస్తే సహించేది లేదని ఆయనఅన్నారు. ఇటీవల జరిగిన గురుపూజోత్సవం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రెండు కోట్ల మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని తద్వారా గిన్నిస్ బుక్ రికార్డు సృష్టిస్తామని ప్రకటించగా నేడు అదే చంద్రబాబు నా యుడు ముఖ్యమంత్రిగా ఉంటూ సహజ వనరులను కాపాడవలసి ఉండగా హరితవనాన్ని ఎడారిగా మార్చే చర్యలు ప్రజలను ఏ విధంగా కాపాడుతాయని ప్రశ్నించారు. ఇప్పటికే ఉద్దానం కిడ్నీ వ్యాధులతో ప్రజ లు పిట్టల్లాగా రాలిపోతుంటే ఇవన్నీ ప్రభుత్వానికి పట్టవా అని విమర్శించారు. కొంత మంది వలస పక్షులకు మధ్యవర్తిస్తులుగా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధి బాగోతం ఈ ప్రాంత ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారని ఇకనైనా కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని ఉద్దాన ప్రాంతంలో నిర్మించే చర్యలను ఉపక్రమించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అనేక పరిశ్రమల పేరిట కార్పొరేట్ సంస్థలకు భూములు అప్పగించిన రైతులు నేడు దీనాతి దీన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఇదే సమస్య ఇక్కడ కూడా పునరావృతం కాబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే శిరీషా

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: కూటమి ప్రభుత్వం పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి సముచిత ప్రాధాన్య ఇస్తున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. గురువారం గరుడభద్ర పంచాయితీ మర్రిపాడు గ్రామంలో సుపరిపాలన ముందడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ప్రజ లకు అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు పెంపు, అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాలపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో అమలు చేయనున్న ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలను వివరించారు. అలాగే గ్రామాల్లో సిమ్మెంట్, బి.టి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సూరాడ మోహ నరావు, క్లస్టర్ ఇన్‌చార్జీ దువ్వాడ హేంబాబుచౌదరి, తెలుగుదేశం యువత బి.శశిభూషణ, పిఎసిఎస్ డైరెక్టర్ రాపాక శాంతామూర్తి, కోనారి గణపతి, అరసవెల్లి ఉమామహేశ్వరరావు, మాజీ కోఆప్షన్ నెయ్యిల సూర్యనారాయణ, విఠల్, పోతనపల్లి సాంబమూర్తి, కొంచాడ మోహనరావులు ఉన్నారు.

జండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఈశ్వరరావు

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం ఆవరణంలో జెండర్ రిసార్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం, లింగ వివక్ష లేకుండా అన్నింటిలోనూ నిర్ణయాధికారం తీసుకునేలా ఉండేలా జి.ఆర్.సి సెంటర్ పని చేస్తుందని అన్నారు. మహిళల పట్ల జరుగుతున్న హింస, వేధింపులకు వ్యతిరేకంగా జి.ఆర్.సి సహాయంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు మహిళలు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఆడపిల్లల చదువు, మంచి ఆరోగ్యంతో వారి భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. మహిళలకు చట్టపరమైన, న్యాయపరమైన సహాయం చేస్తుందని రక్షణ కలిగేలా జెండర్ రిసర్చ్ సెంటర్ పనిచేస్తుందని చెప్పారు. ఇక్కడ జరిగే విషయాలంతా గోప్యంగా ఉంచబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పిడి కిరణ్ కుమార్, ఎంపీడీవో ఎం. ఈశ్వరరావు, ఏపీఎం మాధవి లత, కూటమి నాయకులు డీజీఎం ఆనందరావు పిన్నింటి నాయుడు వెలుగు సభ్యులు తదితరులు ఉన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పలాస: మహిళలపై లైంగిక వేధింపులకు పాల్ప డితే చట్టరీత్య నేరమని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డా. జె. విజయలక్ష్మి అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మహిళలపై లైంగిక వేధింపుల నివా రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు విద్య ద్వారా తమను తాము సాధికారం గా మార్చుకుంటే లైంగిక వేధింపుల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు.అనంతరం కళాశాల నుండి ఇందిరా గాంధీ చౌక్ వరకు చేపట్టిన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. మహిళల సాధికారత కోఆర్డినేటర్ ఏ. సునీత, కళాశాల అధ్యాప కులు మరియు విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కళాశాల మహిళ సాధికారిత విభాగం, విద్యార్థులు కలిసి ఈ చర్యల ద్వారా మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టడంలో భాగంగా ప్రజలకు సరైన సందేశాన్ని అందించడానికి ప్రయత్నిం చారని తెలిపారు.

ఘనంగా ఇంటర్నల్ ఫెస్ట్- విస్మయహ్ 2కే 25

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక ఎనభై అడుగుల కూడలి వద్ద నున్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కాళాశాలలో డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నల్ ఫెస్ట్ విస్మయహ్ లో భాగంగా నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిధిగా ఆదిత్య ఇంజనీర్ కాలేజీ డేటా సైన్స్ ప్రొఫెసర్ డా.స్వరూప పాల్గొని మాట్లాడుతూ ప్రతి రంగంలో డేటా విశ్లేషణ ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు, ప్రస్తుతం అన్ని కార్పొరేట్ సంస్థలు డేటా అనలిస్టులను నియమించుకుం టున్నాయని కాబట్టి డేటా సైన్స్ చేసిన ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్ ఉందన్నారు, ఫెస్ట్ లో భాగంగా నిర్వహించిన పోటీల లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం డైరెక్టర్ బిఎస్. చక్రవర్తి,ప్రిన్సిపాల్ కె. శివశంకర్ లు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కొత్త కొత్త విషయాలపై పరిశోధనలు చేయాలన్నారు,అనంతరం ముఖ్య అతిధిని ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. వేణు, కంప్యూ టర్ విభాగాధిపతి ఎల్. ప్రసాద రావు,కంప్యూటర్ విభాగ అధ్యాపకులు,డేటాసైన్స్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

అప్పలనాయుడు సేవలు చిరస్మరణీయం-ఎమ్మెల్యే రమణ మూర్తి

విశాలాంధ్ర-జలుమూరు: మండల అభివృద్ధి అధికారిగా పని చేసి గురువారం పదవి విరమణ చేసిన కొమరాపు అప్పలనాయుడు సేవలు చిరస్మరణీయమని నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. జలుమూరు మండల పరిషత్ సమావేశం మందిరంలో గురువారం జరిగిన పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని అప్పలనాయుడును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలు ఎంపీడీవోగా ముందు మండల పరివేక్షణ అధి కారిగా జలుమూరు మండల ప్రజానీకానికి సేవలందించిన ఆయనను అభినందించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షు లు వాన గోపి, నరసన్నపేట నియోజక వర్గ సమ న్వయకర్త బగ్గు అర్చన, జలుమూరు ఏఎంసీ చైర్మన్ తత్ర బలరాం, చల్లవానిపేట సహకార సంఘ చైర్మన్ దుంగ స్వామి బాబు, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, పంచిరెడ్డి రామచంద్రరావు, బగ్గు గోవిందరావు, పలువురు మండల స్థాయి నేతలు, అధికారులు, అప్పలనాయుడు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

ఏవో పిరియా శ్రీదేవి

విశాలాంధ్ర-కవిటి: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి,సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారిని పిరియా శ్రీదేవి సిబ్బందికి సూచించారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై రైతు సేవ కేంద్రం ఇన్చార్జి లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బోర్డులు ప్రజలు కనిపించే విధంగా అధికారి పేరు చిరునామా ఫోన్ నెంబర్లతో ఉండాలని తెలిపారు. సమాచారం కోసం దరఖాస్తు చేస్తున్న ప్రతి పౌరుడికి 30 రోజుల్లోపు సమాచారం అందించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు.బిపిఎల్ కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు సమాచారం కోసం దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా అందివ్వాలని తెలిపారు. జీవన్మరణ సమస్యలైతే సమాచారాన్ని 48 గంటలలోపు ఆ వ్యక్తికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన ఏ సమాచారమైన నిర్ణీత రోజులలో అందజేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న వ్యక్తులను బెదిరించడం ప్రలోభాలకు గురి చేయడం చేస్తే చట్టరీత్యా నేరమని, ఆ సంబంధిత అధికారులకు సమాచార హక్కు చట్టం సెక్షన్ల ప్రకారం శిక్ష అర్హులని తెలిపారు.సమాచార చట్టం గౌరవించి సామాన్య ప్రజలకు సమాచారం ఇచ్చే బాధ్యత ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగుస్తులపై ఉందని సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఇన్చార్జీలు పాల్గొన్నారు.

తీర ప్రాంత భద్రతకు చర్యలు తీసుకోండి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో తీరప్రాంతాలైన బారువ, కళింగపట్నం, బావనపాడు తదితర తీర ప్రాంతాల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానంగా మత్స్యకారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సముద్రంలో పని చేసే ప్రతి మత్స్యకారుడు భద్రతతో కూడిన లైఫ్ జాకెట్ విధిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 40 శాతం సబ్సిడీతో లభించే లాబ్ జాకెట్లను 60 శాతం లబ్ధిదారు భరించాల్సి ఉన్నప్పటికీ అందులో 30 శాతం కలెక్టర్ నిధులనుండి సమకూరుస్తామని, మిగిలిన 30 శాతం కూడా సి ఎస్ ఆర్ నిధుల నుండి అందించే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అయితే లైఫ్ జాకెట్ల పంపిణీ అనంతరం లైఫ్ జాకెట్ లేకుండా ఏ ఒక్కరు సముద్రంలోకి వెళ్ళరాదని, వెళ్లిన వారిపై చరణ తప్పవని హెచ్చరించారు. నభ్మిత్రా యాప్ ద్వారా ఫిషింగ్ బోట్ల ట్రాకింగ్ చేయాలని సూచించారు. కొన్ని తీర ప్రాంతాల్లో నెట్ కనెక్టివిటీ కోసం ఎస్ ఐ సి జిల్లా సమాచార అధికారితో సమన్వయం చేయాలన్నారు. బోట్లు ఇతర పోర్టుల నుంచి మానవీయ కారణాలతో వచ్చినా, నిర్వాహక అనుమతి లేకుండా పోర్టులోకి ప్రవేశించకుండా చర్యలు చేపట్టాలన్నారు. బీచ్‌ల వద్ద ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విశ్రాంత దినాలలో, ఆదివారాల్లో ప్రొఫెషనల్ ఈతగాళ్ల అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ, మత్స్యకార ప్రాంతాల్లో వాలీబాల్, నెట్ తదితర క్రీడా సామాగ్రి అందించాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. తీర ప్రాంత మెరైన్ పోలీస్ స్టేషన్ లకు బయో ఫెన్సింగ్ విధానంలో కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా తీర ప్రాంతాలలో వాచ్ టవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పి కె.వి మహేశ్వర్ రెడ్డి, మెరైన్ ఎఎస్పీ, ఇండియన్ నేవీ స్టాఫ్ ఆఫీసర్ ఆదిత్య పాండే, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర రావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, విపత్తుల నిర్వహణ శాఖ డిపిఎం రాము, మత్స్య శాఖ డిడి సత్యనారాయణ, వివిధ శాఖల ఆధిపతులు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌కి విరాళాలు ఇచ్చిన బదిలీ ఉపాధ్యాయులు

విశాలాంధ్ర -జలుమూరు: మండలం చల్లవానిపేట జిల్లా పరిషత్ హైస్కూలో పని చేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు హై స్కూల్ అభివృద్ధికివిరాళాలు అందజేశారు. కొండ దుర్గాబాయి, ఎస్ కుమార స్వామి, వి శ్రీ వాణి ఎస్ కామేశ్వరి ఒక్కొక్కరు రూ.5 వేలు తోపాటు జి రవి మాస్టర్ రూ. 2 వేలు ఆనంద్ కిరణ్ మ్యూజికల్ డ్రమ్స్‌ను హైస్కూల్ కు అందజేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన వీరికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిబ్బంది సత్కరించారు. హై స్కూల్ అభివృద్ధికి తోడు నీడగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు చూపించడం అభినం దించారు.

ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలో కొన్నేళ్లుగా వెలసిన పంచాయతీ స్థల ఆక్రమణలను పంచాయతీ ఈఓ ఎం.శాంతకుమారి పర్యవేక్షణలో గత రెండు రోజులుగా తొలగించారు. కవిటి మెయిన్ రోడ్డుకు వెళ్లే బైపాస్ రోడ్డు ప్రక్కన శాఖా గ్రంథాలయం వెనుక నున్న సర్వే నెంబర్ 145లో కొన్నాళ్ల క్రితం వెలసిన ఇనుప సామాన్ల దుకాణాన్ని పంచాయతీ అధికారులు, సిబ్బంది పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా ఈఓ శాంతకుమారి గురువారం విశాలాంధ్రతో మాట్లాడుతూ ఇది ప్రభుత్వ స్థలమని, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నిర్మాణానికి స్థలం అవసరమైనందున ఉన్నతాధికారుల సూచనల మేరకు స్థలాన్ని ఖాళీచేయించి చదును చేయిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ ఆక్రమణల తొలగింపుపై పట్టణంలో రకరకాల ఊహాగానాలు వ్యాపించాయి. ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో పోలీస్ అధికారులు కూడా పర్యవేక్షణ చేయడం గమనార్హం.

విద్యుత్తు షార్టు సర్క్యూట్‌తో రేకులిల్లు దగ్ధం

విశాలాంధ్ర-నందిగాం: మండలం హర్షబాడ పంచాయతీ పెద్ద గురువూరుకి చెందిన పెద్దింటి జానకిరావు రేకు ఇల్లు బుధవారం రాత్రి విద్యుత్తు షార్టు సర్క్యూట్తో దహనమయ్యింది. ముందుగా మేల్కొని కుటుంబ సభ్యులు బయటకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉన్న విద్యుత్తు పరికరాలైన టీవీ, ఫ్రిజ్ తదితర వస్తువులు కాలిపోవడమే కాకుండా నిత్యావసర సరుకులైన బియ్యం, రాగులు, జొన్నలు తదితర వస్తువులు కాలి బూడిదయ్యాయి. సమాచారం తెలుకున్న తహసీల్దారు. పి.సోమేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని. 2.35 లక్షలు నష్ట పరిహారాన్ని అంచనా వేశారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

- ఏపీయూడబ్ల్యూజే ఈసీ మెంబర్ నర్సింగరావు.

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై, సంక్షేమంపై రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సింగరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ తాను జర్నలిజంలో చేరి 25 సంవత్సరాలు అవుతున్నాయని అప్పటినుంచి తాను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యునిగా పనిచేస్తూ ఆసంఘ బలోపేతానికి కృషి చేశానని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో జర్నలిస్టు సంఘాలు ఉన్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరము పోరాటం చేసేది ఒక్క ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యునిగా ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ప్రస్తుతము జర్నలిస్టులు ఇళ్ల సమస్యలు అక్రిడేషన్ సమస్యలు గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, ఇటీవల జరిగిన ఒంగోలు మహాసభలు ఈ సమస్యలపై తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని తెలిపారు. తనకు కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు కు, ఐజేయు కార్యవర్గ సభ్యులు సోమసుందర్ మరియు నల్లి ధర్మారావు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జగదీష్ రమేష్ లకు అలాగే జిల్లాలో ఉన్న ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ మరియు సభ్యులకు తన టెక్కలి పాత్రికేయ మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: సుదీర్ఘకాలం జిల్లా పోలీసు శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి పోలీసు ఉద్యోగి ఉద్యోగ విరమణ అనంతరం ఆయురా రోగ్యాలతో, సంతోషంగా శేష జీవితాన్ని గడపాలని, శ్రీకాకు ళం జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి కోరారు. జూలై 31, గురు వారం ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు ఉద్యోగస్తులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఘనంగా సన్మానం చేసి, ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేసి,పూలమాలలతో సత్కరించారు. పదవీవిరమణ పొందిన ఇన్స్పెక్టర్ శ్రీ సిహెచ్ . రాజశేఖర్(వి.ఆర్ - శ్రీకాకుళం), సబ్ ఇన్స్పెక్టర్లు ఎన్.వెంకటరమణ(పీసీఆర్- శ్రీకాకుళం), ఎం.చంద్ర రావు (కాశీబుగ్గ-శ్రీకాకుళం), అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు, ఆర్.కూర్మారావు(కవిటి-శ్రీకాకుళం),డి.నిర్మల(హిరమండలం -శ్రీకాకుళం) అను వారు సుదీర్ఘ కాలం పోలీస్ డిపార్ట్మెంట్ లో మంచి క్రమశిక్షణ తో సేవలు అందిం చి, అధికారులచే ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుమారు 35 ఏళ్ళు పోలీసు ఉద్యోగులు గా ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందించిన వారికి సమాజంలోఎప్పుడూ గౌరవం లభిస్తుందని జిల్లా ఎస్పీ కొనియాడారు. సర్వీసులో అనేక ఒడిదుడుకులు, ఒత్తిడిలు ఎదుర్కొని, ఉద్యోగానికి, కుటుంబానికి సమాన తూకంగా వేసుకొని క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అనేది చాలా గొప్ప విషయం అని ఎస్పీ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం లభించిన ప్రతి ప్రయోజనాన్ని, ప్రతి రూపాయిని ప్రణాళిక బద్ధంగా ఖర్చుచేసి, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీస్ డిపార్ట్మెంట్‌కు చేసిన సేవలను ప్రత్యేకంగా ఎస్పీ కొనియాడుతూ, హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. పదవి విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా సరే స్వయంగా వచ్చి నన్ను నేరుగా కలవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు కెవి. రమణ, పి. శ్రీనివాసరావు, పరిపాలన అధి కారి సి. హెచ్ గోపీ నాథ్, ఆర్.ఐ కె నర్సింగ రావు, పోలీస్ అసోసి యేషన్ అధ్యక్షులు ఆర్ కృష్ణం నాయుడు, ట్రెజరర్ భుజంగరావు, జగదాంబ, పోలీసుల సిబ్బంది,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎంఈఓ పోస్టులు ఉమ్మడి సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఎంఈఓ-1 పోస్టులను ప్రభుత్వ పంచాయతీరాజ్ యాజమాన్యాల ఉమ్మడి సీనియారిటీ ద్వారా మాత్రమే భర్తీ చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి కోరారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో యూనియన్ నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జోన్లులోను ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేసే స్కూల్ అసిస్టెంట్ల ద్వారా ఎంఈఓ-1 పోస్టులు భర్తీ చేయడానికి దాదాపు కసరత్తు చేశారని, ఎంఈఓ2 పోస్ట్ లో గెజిటెడ్ హెడ్మాస్టర్ ఉంటుండగా ఎంఈఓ-1 పోస్టులను ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేసే స్కూల్ అసిస్టెంట్ ద్వారా భర్తీ చేయడాన్ని ఎస్టీయూ ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం జిల్లా పరిషత్ యాజమాన్య టీచర్లకు పదోన్నతులలో తీవ్ర అన్యాయం చేస్తుందని ఆవేదన చెందారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు సంబంధించింది 72,73 74 జీవోలు అమలు చేయాల్సి ఉండగా ప్రభుత్వ అధికారులే సమన్యాయాన్ని పాటించకుండా పక్షపాత వైఖరితో వ్యవహరించడం సరికాదని వెంటనే ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకొని ఉమ్మడి సీనియారిటీ ద్వారా మాత్రమే ఎంఈఓ-1 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రీఅపోర్షన్ పోస్టుల్లో పని చేస్తున్న టీచర్ల జీతాలు చెల్లింపు, బోధనేతర కార్యక్రమాల రద్దు,పెండింగ్ బకాయిలు విడుదల,పెండింగ్ డిఏల చెల్లింపులు,ఐఆర్ విడుదల పిఆర్సీ చైర్మన్ నియామకం మొదలైన సమస్యల పరిష్కారానికి ఆగస్టు2న జిల్లాకేంద్రాల్లో చేపట్టిన ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఫ్యాప్టో కరపత్రాన్ని ఎస్టీయూ నాయకులు ఆవిష్కరించారు.సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల రామారావు, కె.గడ్డెన్నాయుడు, కూన శ్రీనివాసరావు, జి. శ్రీనివాసరావు, బి.రామారావు డీవీఎన్ పట్నాయక్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకు రూ.184 కోట్లు

ఆగస్టు 2న జిల్లా వ్యాప్తంగా పంపిణీ
జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: అన్నదాత సుఖీభవ పథకం క్రింద జిల్లాలో 2,74,301 మంది రైతులకు రూ.184 కోట్లు అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఆగస్టు 2న జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులకు నేరుగా నగదు మంజూరు చేస్తామని వెల్లడించారు. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. "సూపర్ సిక్స్" పథకంలో భాగంగా, రాష్ట్రం వాటా కింద రూ.5 వేలు చొప్పున రూ.138 కోట్లు, కేంద్రం పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.2 వేలు చొప్పున రూ.46 కోట్లు మంజూరు కానున్నాయని తెలిపారు.

- గ్రామ సభల ద్వారా పంపిణీ..

ఆగస్టు 2న ప్రతి గ్రామ సచివాలయంలో గ్రామ సభ నిర్వహించి, అర్హులైన రైతులకు లబ్ధి అందించాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పథకం ఉద్దేశ్యం, ఆధునిక వ్యవసాయ సాంకేతికత ప్రయోజనాలు, ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల మార్పు తదితర అంశాలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 2న ప్రారంభించనున్నారు. ప్రకాశం జిల్లా దర్శిలో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు.

- లబ్ధిదారులకు మార్గదర్శకం..

అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాల కలయికతో ప్రభుత్వం ఒక్కో రైతు కుటుంబానికి ఏటా రూ.20,000 ఆర్థిక సహాయం అందించనుంది. ఇందులో కేంద్రం రూ.6,000, రాష్ట్రం రూ.14,000 చొప్పున మూడుఉపాధి విడతల్లో ఇవ్వనున్నారు. మొదటి విడతగా రూ.7,000ను ఆగస్టు 2న విడుదల చేస్తారు. రైతులు తమ అర్హతను తెలుసుకోవడానికి "అన్నదాత సుఖీభవ పోర్టల్" లేదా "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌లోని మీ స్థితిని తెలుసుకోండి ఎంపిక ద్వారా తనిఖీ చేయవచ్చన్నారు. ఏఎఫ్‌సీ లింక్, ఆధార్-బ్యాంక్ ఖాతా అనుసంధానం వంటి పెండింగ్ అంశాలు పూర్తిచేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి కోరాడ త్రినాథ స్వామి, ఉద్యాన శాఖ అధికారి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కవిటి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తుందని టిడిపి మండల అధ్యక్షులు పొందల కృష్ణారావు అన్నారు. ఈ మేరకు గురువారం బెజ్జిపుట్టుగ రైతు సేవా కేంద్రం వద్ద రాయితీపై ఎరువులు అందజేశారు. ఈ సందర్భంగా ఏవో పిరియా.శ్రీదేవి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడకం పెంచి యూ రియా వాడకంను తగ్గించుకోవాలని తెలిపారు. ప్రతీ ఆర్ ఎస్కేలో కూపన్ పద్ధతిలో ఎరువులు పంపిణీ చేయడం జరు గుతుందని తెలిపారు. యూరియా బస్తా ధర రూ.2 66.50పైసలు కావున ప్రతీ రైతు ప్రైవేటు డీలర్లును ఆశ్రయిం చకుండా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి యూరియా కొనుగోలు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్వీ నారాయణ స్వా మి,కూటమి నాయకులు బి.తిరుమల కుమార్,బి జగన్నాథం, పి కాళీ ప్రసాద్, బి మోహన రావు, ధనుంజయం, శ్రీను, లోకనాథం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన హనుమంతు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ఉపాధ్యాయ వృత్తికే హనుమంతు కృష్ణారావు వన్నె తెచ్చారని ప్రధానో పాధ్యాయులు తలగాన హేమారావు అన్నారు. మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేసిన హనుమంతు కృష్ణారావు ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ.. కృష్ణారావు ఇదే పా ఠశాలలో చదివి, రెండు పర్యాయాలు ఇక్కడే ఉపాధ్యాయులుగా పనిచేసి మళ్లీ ఉద్యోగ విరమణ పొం దడం గొప్ప విషయంగా తెలిపారు. అలాగే విద్యార్థుల ప్రగతిలో, పాఠశాల అభివృద్ధిలో తనదైన శైలిలో చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు అధ్యక్షతన జరగగా, సర్పంచ్ డి. మధుకేశ్వరరావు, ఎంపీటీసీ బి. మోహన రావు, పీఎంసీ చైర్మన్ బి.లక్ష్మిపతి, హెచ్. వెంకటరావు, జయరాం చౌదరి, ఎండుదొర, ఎం.ఉపేంద్ర గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది కే. రమణ, టి. యర్రన్న, పి. సోమేశ్వరరావు, కొయ్యల శ్రీనివాసరావు, ఎల్.శ్రీదేవి, ఎన్. మంగరాజు, జి. ని ర్మల, జి. యామిని, సీ.హెచ్. ఉమారావు, వై. కాళిదాసు, పి. గజేంద్ర రావు, ఎం.అప్పల రామ య్య, ఆర్. ఇంద్రసేనరావు, ఎన్. గౌరీ నాయుడు, బి. చంద్రశేఖర్, బి. ఉత్తర కుమారి, జే. నారాయణ, జి. విశ్వనాథం, బి. నాంచారమ్మ, పి. చిన్నారావు, బి. సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు

శిథిలావస్థకు చేరిన సవిగాం ప్రధాన రహదారి

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరు మండలం గొటివాడ ప్రధాన రహదారి నుండి సవిరిగాంమ వరకు వెళ్లే మూడు కిలోమీటర్ల రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గోతులు గోతులుగా తయారై చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు చేరి ప్రయాణానికి ఇబ్బంది కలుగుతుందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ద్విచక్ర వాహనాలు రాకపోకలకు మరింత ఇబ్బంది కలుగుతుందని వాహన యజమానులు తెలిపారు. సుమారు పదేళ్ల క్రితం నిర్మించిన రహదారి నేడు శిథిలావస్థకు చేరింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్సనల్ సెక్రెటరీ స్వగ్రామం కావడం విశేషం. ఇప్పటికైనా అధికారులు, పాలకులు పరిశీలించి రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు.

నీరులేక ఎండుతున్న పొలాలు..మండుతున్న రైతు గుండెలు

విశాలాంధ్ర-జలుమూరు: గత పది రోజులుగా వ్యవసాయానికి అనుకూలమైన వర్షాలు లేకపోవడంతో అనేక ప్రాంతాల వరి ఎద పొలాలు మాడిమసి అవుతున్నా యని పలు ప్రాంత రైతులు ఆందోళన వ్యక్త పరిచారు. జలుమూరు మండలం జోనంకి, రావిపాడు, సారవకోట మండలం అంగూరు పంచాయతీ పరిధిలో వందల ఎకరాలు నీరు లేక ఎండిపోతున్నాయని అక్కడ రైతులు లబోదిబో మంటున్నారు. గత పదిరోజులుగా వ్యవ సాయానికి అవసరమైన వర్షం లేనందున ఈ పరిస్థితి దాపురించిందని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే వ్యవసాయంపై మదుపులు పెట్టి నష్టపోతున్నామని రైతులు స్పష్టం చేశారు. మరో రెండు రోజుల్లో వర్షాలు కురవకపోతే ఈ పొలాలు అన్ని పశువులు మేతకు పనికిరాని రైతులు ఆవేదనతో అన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర-టెక్కలి: ఇటీవల రిటైర్డ్ అయినటువంటి అధ్యా పకులు తమ్మినేని ఆనందరావుకు ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తలసముద్రం సూర్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందరావు మాస్టర్ తన వృత్తిలో ఎంతో మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని, ఆయన నిరంతర కృషి పేద విద్యార్థుల పట్ల అంకితభావంతో పని చేశార న్నారు. మానవ వనరుల అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బసవల గోవిందరావు, కే జగ్గారావు, బి కృష్ణ పాల్గొన్నారు.

కష్టపడిన వారికే పార్టీలో సరైన గుర్తింపు : ఎంఎల్సీ నాగబాబు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: జనసేన పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి సరైన గుర్తింపు లభిస్తుందని ఎంఎల్సీ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. జిల్లాలో పార్టీ సమీక్షా సమావేశానికి గురువారం విచ్చేసిన ఆయన తోటపాలెంలోని ఎచ్చెర్ల నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి డాక్టర్ విశ్వక్సేన్ స్వగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నిర్వహిసు న్న పార్టీ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషిచేయాలన్నారు. కుటుంబ సభ్యులను నాగబాబుకు పరిచయం చేశారు.

అంబేడ్కర్ గురుకులాల్లో మిగులు ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర, ఎచ్చెర్ల: దుప్పలవలస, ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో తొలి విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ బి. బుచ్చిరాజు, పి. పద్మజ గురువారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. దుప్పలవలస గురుకులంలో ఐదో తరగతిలో 13, ఏడో తరగతిలో 1, పదో తరగతిలో 8, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 2 సీట్లు, ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో 8, ఎంపీసీ 5 ఖాళీలు ఉన్నాయి. అలాగే ఎచ్చెర్ల గురుకులంలో ఇంటర్మీడియట్ ప్రథమసంవత్సరం ఎంపీసీ 10, బైపీసీ 2 సీట్లు ఖాళీలు ఉన్నాయి. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా సంప్రదించాలన్నారు. దుప్పలవలసలో 97045 50004, ఎచ్చెర్లలో సీట్లకు 9441957009కు సంప్రదించాలన్నారు.

సకాలంలో సమాచారం అందించాల్సిందే

తహసిల్దార్ పాపారావు



విశాలాంధ్ర-మెలియాపుట్టి: సమాచార హక్కు చట్టం 2005 నిబంధనలకు అనుసరించి ఆయా ప్రభుత్వ శాఖలకు ఆర్.టి.ఐ ద్వారా వచ్చే అర్జీలపై సకాలంలో అర్జీదారులకు సమాచారం అందించవలసిన బాధ్యత ఆయా శాఖలపై ఉందని తహసిల్దార్ పాపారావు అన్నారు. మండల వ్యవసాయ శాఖ సిబ్బందికి సమాచార హక్కు చట్టం 2005 కింద గురువారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి ఆర్టిఐ ద్వారా వచ్చిన అర్జీలు క్షుణ్ణంగా పరిశీలన చేసి తగు సమయంలో సరైన సమాచారాన్ని అర్జీదారులకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు, ఆవశ్యకత గురించి తెలియపరిచారు. సమాచార హక్కు చట్టం 2005 సంబంధించి రికార్డులు పూర్తిస్థాయిలో నిర్వహణ చేసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులకు, వ్యవసాయ సహాయకులకు అన్నదాత సుఖీభవ కింద వచ్చిన 113 ఎన్పీసీఎల్ లింకులేని రైతులకు త్వరిత గతిన బ్యాంక్ ఎకౌంట్ కు లింకు చేసి రైతులకు తెలియపరచవలసిందిగా సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్ బి. పాపారావు, వ్యవసాయ అధికారి దానకర్ణుడు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు సమాచారం చట్టంపై అవగాహన పెంచుకోవాలి

ఎ.వో ధనుంజయ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: సమాచార చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని వజ్రపు కొత్తూరు వ్యవసాయ శాఖ ఎ.వో ధనుంజయ అన్నారు. గురువారం వజ్రపుకొత్తూరు రైతు సేవా కేంద్రం దగ్గర సమాచారం చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2025 యాక్ట్ గూర్చి ఉద్యోగులకు అవగాహన కలిగించారు. ఫిర్యాదు చేసిన వారికి సరైన సమాచారం ఇవాల్సిన బాధ్యత సంబంధిత ఉద్యోగులదేనని అన్నారు. అలాగే రికార్డుల నిర్వహణ ఫిర్యాదు చేసిన వారికి 30 రోజుల్లో స్పందించాలన్నారు. కార్యక్రమంలో ఎ.డి ఎం.రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జాడపూడి ఆర్ ఎస్ (బెలగాం) గ్రామంలో వెలసిన శిర్డీసాయిబాబాకు శ్రావణ మాసం గురువారం కావడం తో మహిళలు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఉదయం మేలు కోలుపు, కంకడహాతి, మధ్యాహ్నం విశేష పూజలు ని ర్వహించారు. అనంతరం కొం చాడ సోమేశ్వరరావు దంపతు ల ఆర్థిక సహాయం తో అన్నదా న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో చు ట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బాబాని దర్శించుకున్నారు.

ఎరువుల సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కంట్రోల్ రూమ్ నంబర్: 9121863788

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకా కుళం: రైతులకు ఎరువుల లభ్యత, సరఫరా, ధరలపై ఏ వైనా సమస్యలు, ఫిర్యాదులు ఉం టే వెంటనే సంబంధిత అధికారులు స్పందించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు లు ఎరువుల సంబంధిత సమస్యలను కంట్రోల్ రూమ్ నంబర్ 91218 63788 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని కోరారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా రైతు ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

రైతుల ప్రయోజనాన్ని దృష్టి లో ఉంచుకుని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సమ ర్థవంతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

మెనూను తప్పని సరిగా అమలు చేయాలి

- ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: హాస్టల్స్లో మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం రామయ్యపుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల హాస్టల్స్ వార్డెన్స్తో అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది కొత్తగా చేరిన పిల్లలు వివరాలు, అలాగే మొదటి నుంచి ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్టల్స్లో ఉన్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దినవారి మెనూతో పాటు ఇతర సదుపాయాలు అమలు చేయాలని, అక్కడ స్నానపుగదులు, మరుగుదొడ్లు నిర్వహణ స క్రమంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కా ర్యక్రమంలో నియోజక వర్గంలోని 4మండలాల వార్డెన్లు పాల్గొన్నారు.

జిల్లాలో ఎరువుల కొరత లేదు

రాజకీయ అవగాహన లేని వారి విమర్శిస్తున్నారు
ఆమదాలవలసకు కూన రవికుమార్ 'డాన్'

విశాలాంధ్ర-ఆమదాలవలస: జిల్లాలో ఎరువుల కొరత లేదని వ్యవసాయం పట్ల అవగాహన లేనివారు తెలిసి తెలియని జ్ఞానంతో ఇరువులపై రైతులను మభ్యపెట్టే విధంగా విమర్శలు చేస్తున్నారని వైసీపీని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, డిసిసిబి అధ్యక్షులు శివ్వాల సూర్యం అన్నారు. గురు వారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభి వృద్ధి పదంలో ఆముదాలవలసను నడిపిస్తున్న ఎమ్మె ల్యే రవికుమార్ పై విమర్శలు సంధించడం తగదన్నారు. రాజకీయాలతో పాటు కుటుంబ పెద్దగా తన కుమార్తె గ్రాడ్యుయేషన్ ఫంక్షన్కు యూకే వెళ్లారని దాన్ని విహారయాత్రలకు వెళ్లారని వైసిపి నాయకులు విమర్శించడం తగదన్నారు. అక్కడ ఉన్నప్పటికీ రైతులందరికీ ప్రభుత్వ సేవలు అందే విధంగా నిరం తరం అక్కడనుండే మానిటర్ చేస్తున్నారని ఆ విష యాన్ని వైసీపీ నాయకులు గుర్తించాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత సాగర్, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపద రావు మురళీధర్ రావు బివి రమణ(కొండబాబు), పిఎసిఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బోసెల అప్పారావు లు మాట్లాడుతూ ఆమదాలవలసకు ఎమ్మెల్యే రవికు మార్ డాన్ అని ఆయ నను విమర్శించే సాయి ఎవరికీ లేదు అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటంలో ఆయన వ్యవహార శైలి ఒక డాన్ లా ఉంటుందని తెలి పారు. దేశంలో ఎక్కడా లేనంత విధంగా జిల్లాలోనూ ముఖ్యంగా ఆముదాలవలస నియోజకవర్గంలోనూ ఎరువులను సక్రమంగా అందించిన ఘనత తెలుగు దేశం పార్టీకి చెందుతుందన్నారు. ఏదో కొన్ని ప్రాంతాల్లో కొంతమంది డీలర్లు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయ డానికి ఎరువులను కుత్రిమ కొరత సృష్టించారని వారిని కూడా అధికారులు అదుపులోకి తీసుకుని పరిస్థితులు సక్కదిద్దారని వివరించారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ప్రకృతి సంపదను దోచుకుని దాసుకున్న వైసీపీకి గుర్తు లేదా అని ప్రశ్నించారు.500 మెట్రిక్ టన్నుల యూరియా, 87 మెట్రిక్ టన్నుల డిఎపీ ఎదలకు సరిపడా అందించామని రెండో విడత దమ్ములకు ఒకటవ తేదీ నుండి రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్నామని స్పష్టం చేశారు. రాజకీయాలను కలుషితం చేయకుండా వ్యవహ రించాలని సూచించారు. సకాలంలో ఎరువులు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తట్టుకోలేని వైసిపి వారు రైతులను మభ్యపెట్టే విమ ర్శలు చేస్తున్నారని ఇది ఎంత మాత్రం తగదు అన్నా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 600 కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృ ద్ధికి మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత తదితరులు ఉన్నారు.

రైతులు, మహిళలు యువతను చంద్రబాబు మోసం చేసారు

టెక్కలి నియోజకవర్గం ఇంచార్జి పేడాడ తిలక్

విశాలాంధ్ర సంతబొమ్మాళి, రైతులను,యువతను,మహిళలకు చంద్రబాబు నాయుడు మోసం చేసి తీవ్రమైన ఇబ్బందుల్లోకి నెట్టారని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. గురువారం సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో స్థానిక సర్పంచ్ పిలకా బృందాదేవి రవికుమార్ , పీరుపల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు బుద్దా మోహన్ రెడ్డి అధ్యక్షతన బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్ పాల్గొని మహిళలతో,రైతులు తో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి రైతులు,మహిళల సంక్షేమానికి నిరంతరం పాటు పడ్డారని, చంద్రబాబు ఎన్నికల్లో అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. ఎన్నికలు జరిగి సుమారు ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజా సంక్షేమానికి సంబంధించిన పథకాలు ఏవి అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. తెలుగుదేశం నాయకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపైన గ్రామంలో ర్యాలీ నిర్వహించి చంద్రబాబు ఇచ్చిన హామీలు, చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి జడ్పీటీసీ సభ్యులు పాల వసంత రెడ్డి,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయ కులు(గోవిందరావు)వైసీపీజిల్లా కార్యదర్శి ఎన్ని మన్మధరావు, , ఎంపీ పీ ప్రతినిధి మేరుగు అప్పారావు వైస్ ఎంపీపీ నక్క భీమారావు, మహిళా అధ్యక్షురాలు జోగి రాములమ్మ, మార్పు నాగభూషణం, మాజీ ఏ ఎంసి చైర్మన్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి ,జీరు బాబురావు. పాల మహేష్ , సూరాడ రాజారావు,అంగ మల్లీష్, బీసీ సెల్ అధ్యక్షులు రేయ్య ప్రసాద్ రెడ్డి,బసకల.సీతారాం,నీలాపు రామారావు, తై.నారాయణ,పంగ రామయ్య, వాడరేవు సింహాచలం,శ్రీరాములు. నీలాపు లింగరాజు, నీలకంఠం,లోపింటి. రాములు, బత్తల సుధాకర్ ,వాడరేవు రవికుమార్,వాడరేవు చిరంజీవిలు వాడరేవువాసు, లివైస్సార్సీపీ సోషల్‌లి లిమీడియా కన్వీనర్,లి బితిప్పాన మణికంఠ రెడ్డిబి , వైఎస్ఆర్ సీనియర్ నాయకులు , సంతబొమ్మాళి మండలం లోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సునామీ విపత్తు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం అవసరం

జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శీకాకుళం: సునామీ వంటి విపత్తుల సమయంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. గురువారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ విషయాన్ని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తీరప్రాంత గ్రామాల్లో సునామీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మత్స్యకారుల కుటుంబాలు, వారి వలలు, పడవలు, ఇతర ఆస్తులకు ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత శాఖలు పాటించాల్సిన ప్రామాణిక కార్యాచరణ విధానాలు గురించి ఆరా తీశారు. ప్రతి శాఖ తమకంటూ ఒక కార్యాచరణ విధానాన్ని రూపొందించుకోవాలని, దానిని సమర్థవంతం గా అమలు చేయడానికి అవసరమైన వనరులను సమకూర్చుకోవాలని సూచించారు. కీలకమైన విపత్తుల సమయంలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ, పశుసంవర్ధక, రాష్ట్ర విపత్తుల నిర్వహణ వంటి ముఖ్యమైన శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని ఆయన పునరుద్ఘాటించారు. విపత్తుల నిర్వహణ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాము మాట్లాడుతూ తుఫానుల సమయంలో తుఫాను ఆశ్రయ కేంద్రాలను ఉపయోగిస్తామని, అయితే సునామీ వంటి పరిస్థితుల్లో అవి కూడా సురక్షితం కానందున బాధితులను తరలించడానికి ప్రత్యేకమైన, సురక్షితమైన ప్రాంతాలను గుర్తించాలని కోరారు. రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం నుండి జిల్లా యంత్రాంగానికి సమాచారం అందిన వెంటనే, దానిని తక్షణమే అన్ని శాఖలకు తెలియజేయబడుతుందని ఆమె వివరించారు. ఆర్డీఓ గంగాధర్ మాట్లాడుతూ, ప్రజలను తరలించడానికి సరైన ప్రణాళికను రూపొందించామని, తక్షణ చర్యలకు ఎటువంటి జాప్యం జరగదని భరోసా ఇచ్చారు. ప్రజలు తరలింపునకు సరిగా సహకరించడం లేదని, కాబట్టి కుల పెద్దల సహకారం తీసుకుని వారికి ముందుగా సునామీపై అవగాహన కల్పించాలని పోలీస్ శాఖ అధికారులు కోరారు. అదేవిధంగా పాఠశాల పిల్లలకు కూడా వీటిపై అవగాహన కల్పించాలని వారు సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ జిల్లా సహాయ ఫైర్ అధికారి శ్రీనుబాబు మాట్లాడుతూ సునామీకి ముందు, సునామీ సమయంలో, సునామీ తదుపరి నిర్వహించాల్సిన కార్యక్రమాలను శాఖాపరమైన ప్రామాణిక పద్ధతుల ద్వారా అన్ని శాఖల సమన్వయం, సహకారంతో స్పందించేందుకు ఏర్పాట్లు, పరికరాలు సమకూర్చుకున్నామని తెలియజేశారు. ఈ సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినే అవకాశం ఉన్నందున పోలీస్ విభాగం వైర్లెస్ సెట్ల ద్వారా కమ్యూనికేషన్ అందిస్తూ సూచనలు జారీ చేస్తామని డీఎస్పీ శేషగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డీడీ సత్యనారాయణ, పోలీస్ శాఖ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఇతర సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు

ఇచ్చిన హామీలపై టీడీపీని నిలదీయండి

నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త చింతాడ

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టిడిపి వారి గ్రామాలకు వస్తే వారిని నిలదీయాలని వైసీపీ నియోజకవర్గ సమ న్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నారు. సైలా డలో సైలాడ దాసు నాయుడు, జొన్నవలసలో శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో గురువారం బాబు షూరిటీ మో సం గ్యారెంటీ, రీ కాల్ మేనిఫెస్టో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు జరిగితే ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాల ద్వారా 87 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం పేదలకు బకాయి పడిందని వివరించారు ప్రభుత్వం పేదలకు బకాయి పడిందని వివరించారు. అధికారం కోసం హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత పథకం అమలు చేస్తే రాష్ట్రా న్ని అమ్మేయాలని మంత్రుల ద్వారా లీకలిస్తున్నారని విమర్శించారు. 83 లక్షల మంది యువకులు ఉన్నా రని వారందరికీ తల్లికి వందనం 15000 చొప్పున అందిస్తామని కేవలం 38 లక్షల మందికి అందించారని వివరించారు. వివిధ కారణాలతో మిగిలిన వారికి ఆ పథకాన్ని ఎగ్గొట్టే కార్యక్రమాన్ని చేశారని తెలిపారు. ఏడాదికి మూడు సిలిండర్లు మాటే ఏమైందని నిలదీ యాలి అన్నారు. చంద్రబాబుది పేదలను ద్వేషించే మనస్తత్వంలోని విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నా పేదలు నా బీసీలు నా మహిళలు అనే వారిని తెలిపారు. సమాజంలో పేదవాడు గౌరవంగా బ్రతకా లని వైసిపి హయాంలో ఇంటింటికి అందించే వారిని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపడితే వాటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనను అడ్డుకునేందు కు ఎన్నో కుయుక్తులు కుట్రలు పన్నారని జనాభిమా నం ముందు ఆ కంచెలు గోతులు అడ్డుకోలేకపోయా యన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్ మూర్తి, ఏసిఎస్ మాజీ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, చలపతిరావు, మొండేటి కూర్మారావు లు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.లక్ష్మణరావు, గోవిందరావు, రాజు, సింహాచలం, అన్నెపురాజు ఎంపీటీసీలు సర్పంచులు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.